# రూ. 35 లక్షల విలువ గల...34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు చేసిన పోలీసులు

తిరుపతి కార్పొరేషన్ 7 ప్రభాతవార్త : కడప జిల్లా బద్వేలు అటవీ ప్రాంతంలో 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో మేరకు ఆర్ ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ ఎస్ ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. సి.రామాపురం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వీరు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా 34 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారి నించి మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వీటి విలువ రూ. 35లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్ ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# పకడ్బందీగా టెన్త్ పరీక్షల నిర్వహణ

**స్ట్రాంగ్ రూమ్ వద్ద జాగ్రత్త వహించాలి - ఆర్జేడీ శ్యామూల్**

డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ

చిత్తూరు రూరల్, మార్చి 7 ప్రభాతవార్త: టెన్త్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి పూర్తి చేయాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరబాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని విద్యాశాఖ ఆర్జేడీ శ్యామూల్ పేర్కొన్నారు. జడ్పీ సమావేశభవనంలో శుక్రవారం టెన్త్ పబ్లిక్ పరీక్షలు-2025 నిర్వహణపై విద్యాశాఖ ఆర్జేడీ శ్యామూల్ డిఆర్ఓ మోహన్‌కుమార్, డిఇఓ వరలక్ష్మీలతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, సి-సెంటర్ల కస్టోడియన్లలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్జేడీ శ్యామూల్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షల నిర్వహణలో భాగ స్వాములైన అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి ఎలాంటి పొరబాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి కొంత మందికి అనుభవం వుండవచ్చునని, కొంతమంది మొదటిసారి చేస్తుంటారని అయినప్పటికీ ప్రతి విషయంను అవగాహన చేసుకుని ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పని చేయాలన్నారు. టెన్త్ పరీక్షల నిర్వహణను ప్రతి ఒక్కరు ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పరీక్షల నిర్వహణలో ప్రతి అంశం ఎంతో ముఖ్యమైనదని, పరీక్షల నిర్వహణ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో జాగ్రత్త పరిచే వరకు అప్రమత్తంగా వుండాలని కస్టోడియన్లను ఆదేశించారు. అలాగే రోజువారీ పరీక్షల ఆధారంగా పరీక్షా పేపర్లను తేదీ, సబ్జెక్టు కోడ్ కలిగిన లేబుల్ అంటించడం వల్ల గందరగోళం వుండదని, స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే విధానంపై జాగ్రత్త వహించాల న్నారు. పరీక్షల నిర్వహణలో సిట్టింగ్ స్క్వాడ్‌లు కీలకమని, పరీక్షల ప్రారంభానికి ముందురోజు స్టోరేజ్ పాయింట్లను కస్టోడియన్లు, ఇన్విజిలేటర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఆ రోజుకు సంబంధించిన పరీక్షా ప్రశ్నాపత్రంను తీసుకుని పరీక్షా కేంద్రంకు చేరుకుని బీరువాల్లో భద్రరపరచాలన్నారు. పరీక్షా సమయానికి ముందు ఉదయం 9.15 గంటలకు బీరువా నుండి తిరిగి ఓపెన్ చేసి పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో సమయ పాలన చాల ముఖ్యమని, ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించి పరీక్షల నిర్వహణను పక్కాగా నిర్వర్తించాలన్నారు. డిఆర్ఓ మోహన్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ ప్రక్రియ అనేది సంవత్సరం మొత్తం విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారిల కష్టానికి ఫలితం అన్నారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణ అందరికి కీలకమైన అంశమని, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను పక్కాగా నిర్వర్తించాలని కోరారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ పాత్ర కీలకమని, వీరిద్దరి సమన్వయంతో పరీక్షా కేంద్రంలో తప్పిదాలు జరుగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రశ్నాపత్రాలు సరైనవా! కాదా! పరీక్షల కోడ్ సరైనదా! కాదా! చూసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం వీరిద్దరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, ఎంఇఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గత ఏడాది కంటే భిన్నంగా జాతర

**-అన్ని శాఖల అధికారులు సమన్వయతో జాతర విజయవంతం**

చిల్లకూరు, మార్చి 7 ప్రభాతవార్త : తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంబుగా వెలసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 25 నుండి 28 వరకు జరగనున్న సందర్భంగా శుక్రవారం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వ ర్యంలో అమ్మవారి సన్నిధిలో జాతర ఏర్పాట్లపై డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సామన్వయపరచుకొని ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. గత ఏడాదిని దృష్టిలో ఉంచుకొని భిన్నంగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, పారిశుధ్యం, శానిటేషన్, వైద్యంతో పాటు అంతరాయం లేకుండా విద్యుత్తు సమస్య, వాహనాలు రాకపోకలకు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు జాతర నాలుగు రోజులు సిలికా, మైనింగ్లకు సంబంధించిన లారీలను నిలుపుదల చేయాలని అదేవిధంగా జాతర జరిగే ప్రాంతాల్లో మద్యం విక్రాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. డి.ఎస్.పి గీతకుమారి, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు ఈవో నవీన్ కుమార్, చిల్లకూరు, కోట తాసిల్దార్లు శ్రీనివాసులు, జయజయ రావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ ఉషశ్రీ, ఆలయ చైర్పర్శన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి, సీఐ కిషోర్‌బాబు, ఎస్ఐ సురేష్ బాబు, కమిటీ సభ్యులు చిల్లకూరు దశరథ రామ్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి నాయకులు అన్న మునిశేఖర్, దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటేరు చెరువు...
# ఎస్.సి.వి నాయుడుదా! ప్రభుత్వానిదా ?

**- జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే నాని, రెవెన్యూ అధికారులే తేల్చాలి - సీపీఐ, సీపీఎం,ఆర్‌పీఐ,రైతు సంఘాలు, వామపక్షాల డిమాండ్**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాలు

తిరుపతి హెల్త్, మార్చి 7 ప్రభాతవార్త : ఓటేరు చెరువు శ్రీ కాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడుదా... లేకుంటే ప్రభుత్వానిదా...? అని జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రెవెన్యూ అధికారులే తేల్చాలని సీపీఐ, సీపీఎం, ఆర్‌పీఐ, రైతు సంఘాలు, వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయా పార్టీలు, వామపక్షాల నేతలు, రైతు సంఘాల నేతలు మాట్లాడారు. సీపీఐ నేత మురళీ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి నేటి వరకు పది కోర్టుల్లో ఓటేరు చెరువు, ప్రభుత్వ భూమి అని ఉందన్నారు. అయితే 2014లో అప్పటి ఆర్డీవో రామచంద్రారెడ్డి, ఎమ్మార్వో యుగంధర్ ఓటేరు చెరువు రూపు రేఖలే మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఓటేరు చెరువు పూర్తిగా సర్వే నెంబర్లు 376,377లోని 15 ఎకరాల్లో ఐదు ఎకరాలు హైవే రోడ్డుకు పోను మిగిలిన 10 ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిందని ఆ భూమిలో కలెక్టర్, ఎస్పీ, హైకోర్టు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలన్నారు. సీపీఎం మురళీ మాట్లా డుతూ ఎస్సీ వీ నాయుడు వామపక్షాలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. వామపక్షాల వెనుక వైసీపీ పార్టీ ఉంది అని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో రూ.300 కోట్లు విలువ ఉండగా నేడు రూ.వెయ్యి కోట్లు ఉందని, అన్ని పార్టీలు కలిసి ఓటేరు చెరువును కాపాడుకోవాలన్నారు. సీపీఎం నాగరాజు మాట్లాడుతూ సర్వే నెంబర్లు 370,376, 377లలోని 36.72 సెంట్ల ఓటేరు చెరువుకు సంబంధించిన ప్రభుత్వ భూమి అన్నారు. త్వరలో ఓటేరు చెరువు పరిరక్షణ కమిటి ఏర్పాటు కానుందని తెలిపారు. సీపీఐ విశ్వనాథం మాట్లాడుతూ గత ఆగష్టు 2024 వరకు ఓటేరు చెరువు నీటితో కళకళలాడుతుండేదని, నేడు ఓ కాలువ ద్వారా ఆ నీటిని తీసివేసి గ్రావెల్ పోసి చెరువును పూడ్చివేయడం దారుణమన్నారు. అంతకు ముందు ఆర్‌పీఐ నేత అంజయ్య మాట్లాడుతూ దమ్ముంటే ఎస్సీ వీ నాయుడు తన భూమి అని ఫ్రై చేసుకోవాలని సవాల్ విసిరారు.ప్రభుత్వ భూమి ఒక సెంటు ఎవరైనా ఆక్రమిస్తే ఏడేళ్ళు జైలు శిక్ష అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్సీ వీ నాయుడుకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడడం ఓటేరు చెరువు కబ్జా వెనుక పెద్ద తలకాయల హస్తం ఉందన్నారు. రైతు నాయకుడు మాగాంటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కోర్టులో కేసులు మీద కేసులు జరిగినా ఓటేరు చెరువు ప్రభుత్వ భూమిగానే ఉందన్నారు. ఎస్.వి.నాయుడు భూమి అయితే కోర్టు ద్వారానే తేల్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో నేతలు వామపక్షాల నేతలు రాధాకృష్ణ, జయచంద్ర, పెంచలయ్య, గాయాల గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి రైతులు ముఖ్యమా...
# చెవిరెడ్డి మెప్పు ముఖ్యమా! : ఎస్సీవీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌సివి నాయుడు తదితరులు

శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తికి చెందిన రైతులకు అన్యాయం జరుగుతుంటే, రైతుల తరపున నిలవాల్సిన శాసనసభ్యుడు శాసనసభలో చంద్రగిరి మాజీ శాసనసభ్యుడు వైకాపా నాయకునికి మద్దతుగా మాట్లాడటం తగదని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు మరి కొందరు నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివమెత్తారు.1906 నాటి రికార్డుల ప్రకారం చెరువు కాదని, పుంజపొలం అని స్పష్టంగా ఉన్నా మసిబూసి మారెడు చేస్తూ, రైతుల కడుపుకొట్టడానికి కొందరు ప్రణాళికలు రూపొందించుకుంటే తాను రైతులకు న్యాయం చేయటానికి ప్రయత్నిస్తుంటే తనపై దుష్ప్రచారాలు చేస్తూ పాలకులకు, చాడీలు చెబుతూ చంద్రగిరి మాజీ శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో చేతులు కలపటం ఎంత వరకు సమంజసమన్నారు. అయితే శ్రీకాళహస్తి శాసనసభ్యుని తీరును, తాము మొదట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తరువాత మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకొచ్చి శ్రీకాళహస్తిలో పార్టీని ప్రజల్ని కాపాడుకోమని అభ్యర్థిస్తామన్నారు. ఓటేరు చెరువుకు సంబంధించిన పూర్తి రికార్డులున్నాయని సర్వే నెంబర్ 377లో భూములను శ్రీకాళహస్తికి చెందిన రైతులు కొనుగోలు చేసారని పురుద్ఘాటించారు. చాడీలు చెప్పి లబ్ది పొందాలనుకోవటం గమనిస్తే మనం ఎటు వెళుతున్నామో పరిశీలించుకోవాలన్నారు. తనకు రామచంద్రారెడ్డికి ఎలాంటి సబంధం లేదని ఒకరి పేరుతో పబ్బంగడుపుకోవాల్సిన దుర్గతి లేదని ఎస్‌సివి నాయుడు ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య, కన్నయ్యనాయుడు, కరుణాకర్ నాయుడు, చెంచు కృష్ణయ్య, ప్రసాద్‌నాయుడు, నారాయణయాదవ్, అంజూరు సుధాకర్, ప్రసాద్‌నాయుడు, కిషోర్, బాలాజి నాయుడు, హరినాయుడు, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**-అధికారులు పెదవి విప్పరెందుకు?**

ఓ భూవివాదానికి సంబంధించి అధికారపార్టీలో ఇద్దరు నాయకులకు మధ్య వివాదాలు కొనసాగుతుంటే జిల్లాకు చెందిన అధికారులు ఎందుకు పెదవి విప్పరనే చర్చ సాగుతుంది. ఈ భూములకు సంబంధించి ఇద్దరు నాయకులూ చంద్రగిరికి చెందిన మాజీ శాసనసభ్యుని కేంద్రబిందువుగా చెబుతున్నారు. మరి ఈ భూములకు సబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఏముంది? ఎవరి వాదన కరెక్టు, ఇంతకూ వివాదాస్పదమైన భూములపై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇస్తే ఈ సమస్య ఉండదు కదా? అని చర్చించుకుంటున్నారు.

# కుప్పంలో రోడ్డు విస్తరణకు... మూడ్నెల్ల తర్వాతే ముహూర్తం

**- అండర్ గ్రౌండ్ డ్రైన్ల నిర్మాణం అనంతరం పనులు మొదలు**

కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలోని ప్రధాన రహదారి నేతాజీ రోడ్‌లో మిగిలి ఉన్న మూడో రీచ్ రోడ్డు విస్తరణ పనులు మరో మూడు నెలల తర్వాతే చేపట్టనున్నారు. 2014-19 మధ్య కుప్పం పట్టణం ఏరియా ఆస్పత్రి సర్కిల్ నుంచి కుప్పం రైల్వే గేటు వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని నిర్ణయించి మొదటి రెండు దశల్లో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు. ఏరియా ఆస్పత్రి నుంచి పాతపేట చెరువు కట్ట వరకు, అక్కడనుంచి ఎంఆర్ రెడ్డి సర్కిల్ వరకు రెండు రీచ్‌లుగా రోడ్డును విభజించి అప్పట్లో పనులు చేపట్టారు. ఇరుగ్గా ఉన్న ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి అప్పట్లో తెదేపా ప్రభుత్వం భవన యజమానులకు తగు పరిహారం అందించింది. అనంతరం పనులు ముందుకు సాగాయి. ఇదిలా ఉండగా 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వ ం అధికారంలో రావడం అప్పట్లో మూడో రీచ్ పనులను రద్దు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులు ప్రతిపాదనలు పంపగా 2020లో అప్పటి ఆర్‌అండ్‌బి చీఫ్ ఇంజనీర్ కుప్పంలో మూడో రీచ్ పనులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ విషయం ఇటీవలే బయటకు పొక్కింది. మరలా సిఎం చంద్రబాబునాయుడు అధికారంలో రావడంతో మూడో రీచ్ పనులు పూర్తి చేయాలని తలచారు. కుప్పంలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రధాన రహదారిలో మిగిలి ఉన్న మూడో రీచ్ పనులు పూర్తి చేయాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నిర్ణయించారు. క్షేత్రస్థాయి లో సైతం ఆయన ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో గతంలో రద్దు చేసిన మూడో రీచ్ పనులకు సంబంధించి మరలా కొత్తగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కాగా రోడ్డు ఇరువైపులా సుమారు 70 అడుగులు ఉండేలా అధికారు లు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిసింది. తొలుత మార్చి నెలలో భవనాలు కోల్పోయే యజమానులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుని ఆపై రోడ్డు విస్తరణ పనులు చేయాలని భావించారు. అయితే ప్రస్తుతం కుప్పం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా మలచేందుకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో విజయవాడనుంచి ప్రతినిధుల బృందం విచ్చేసింది. పట్టణ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌ను ఈ బృందం రూపొందించనుంది. ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా కుప్పం పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (యుజిడి )నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపడితే మరలా యుజిడి నిర్మించాలంటే ఇబ్బందులు వస్తాయి. దీంతో రోడ్డు విస్తరణ పనులకు మరికొంత సమయం పట్టనుంది. అన్నీ కుదిరితే జూలై నెలలో మూడో

# పుష్పయాగంతో ముగిసిన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం స్వామి అమ్మవార్ల పుష్పయాగంతో ముగిసాయి. పది రోజుల పాటు టిటిడికి అనుబంధంగా ఉన్న తొండమాన్‌పురం ఆలయంలో భారీ ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి రోజు ఆలయంలో కార్యక్రమాలతో పాటు గ్రామోత్సవాలను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఆలయంలో పుష్పయాగం నిర్వహించారు.సాయంత్రం నుంచి ఆలయంలో భక్తుల సందడి కనబడింది.స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను సర్వాంగ సుందరంగా అలంకరించి ఉత్సవర్లను వేదికమీదకు చేర్చారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ అర్చకులు 'పుష్పయాగాన్ని' నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో చివరిదైన పుష్పయాగానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండగాలుగా తరలి వచ్చారు. శ్రీనివాసుని ఉత్సవాలను తిలకించుటకు వేయి కళ్లు అయినా చాలవన్నట్లు స్వామి అమ్మవార్ల అలంకారాలను తీర్చి దిద్దారు.ఏర్పాట్లును ఆలయాధికారులు పర్యవేక్షించారు. దిన దినాభివృద్ధి చెందుతున్న తొండమాన్‌పురం ఆలయానికి భక్తులు వస్తున్నారు. కానీ అభివృద్ధి అంతంత మాత్రంగా మారింది. గతంలో పర్యాటక శాఖ ఈ ఆలయానికి బస్సులను నడిపే వారు. వసతులు కల్పించే వారు. జాతీయ రహదారికి పక్కనే ఉన్న ఈ ఆలయానికి తగిన ప్రచారం కల్గిస్తే ఇంకా ఎంతో అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉంది.తొండమాన్ చక్రవర్తిచే నిర్మించిన ఆలయానికి సంబంధించిన చరిత్రకు ఆలయాధికారులు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శుక్రవారం కార్యక్రమాలకు సుమారు 500 కిలోల పూలను టిటిడి సమకూర్చింది.ఈ కార్యక్రమాలనుడెప్యూటి ఇఓ దేవేంద్రబాబు, సూపరింటె ండెంట్ జ్ఞాన ప్రకాష్,టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌రెడ్డి, అర్చకులు రమణాచార్యులు,బాబు గురుకుల్, కృష్ణగుకుల్, జయకుమార్, గోపి,మాధవాచార్యులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాలలో...
# సిసి కెమెరాలు ఏర్పాటు

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య**

తిరుపతి కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : నగరంలో అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భాగంగా నగరంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను శుక్రవారం ఉదయం స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ, పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. పలు మార్పులను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఏ ప్రాంతంలో ఏమి జరిగినా తెలిసేలా అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి)ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలోని ఏమి వస్తున్నాయి, వెళుతున్నాయి, తెలుస్తాయని తెలిపారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపైన చెత్త వేసినా, చెత్త వాహనాలు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయి, ఫుట్ పాత్ లు ఆక్రమించినా, ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, ఏవైనా నేరాలు జరిగినా తెలుసుకుని అరికట్టేందుకు వీలుంటుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి లు బాలాజి, మూర్తి, స్మార్ట్ సిటీ, పోలీసు, ఏఈకామ్ ప్రతినిధులు అన్నారు.

## ఎండీ పుత్తూరు నుంచి మంగళం వరకు...
# టీటీడీ నిధులతో వాటర్ పైపులైన్

**- త్వరితగతిన పూర్తి చేసి నీటి కొరత తీర్చాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త : ఎండీ పుత్తూరు నుంచి మంగళం వరకు టీటీడీ నిధులతో వాటర్ పైపులైన్ వెంటనే పూర్తి చేసి టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి కొరతను తీర్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జేసీ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్యతో కలిసి టీటీడీ పైపులైన్ పనులపై ఆయన సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు అందజేశారు. అంతే కాకుండా భవిష్యత్‌లో టీటీడీ సంస్థలకు,ప్రజలకు మంచి నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్‌భరత్‌రెడ్డి, డెప్యూటీ జోనల్ మేనేజర్ రాంబాబు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ శ్యామ్ సుందర్, ఈఈ తులసికుమార్, తదితరులు పాల్గొన్నారు.

**వేసవిలో నీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకోవాలి:**

రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం జూమ్ కాన్ఫెరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ, డీఈ, ఏఈఈతో తాగునీటి ఎద్దడి నివారణపై సమావేశం నిర్వహించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున మండలాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జిల్లాలో అన్ని జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని, భూగర్భ జలాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ సంబంధిత అధికారులు జిలల్లాలోని అన్ని బోరు బావులు, చేతిపంపులు గ్రామీణ నీటి సరఫరా పథకాలు, ప్రజా నీటి సరఫరా పథకాలు అన్ని సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన తాగునీటిని పంపిణి చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ భాస్కర్ నాయుడు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకులు అరెస్ట్!

రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త : రేణిగుంట పట్టణంలో ఐదు మంది యువకులు గంజాయి అమ్ముతుండగా తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో శుక్రవారం రేణిగుంట అర్బన్ సీఐ శరత్ చంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకొని ఒక కేజీ గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించారు. స్టేషన్ రైటర్ గౌరీ నాయుడు కథనం మేరకు రేణిగుంట పట్టణానికి చెందిన క

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## టీచర్ల సీనియార్టీ జాబితా సవరణ

**చిత్తూరు రూరల్, , మార్చి 7 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలను సవరించాలని యుటిఎఫ్ నాయకులు అర్జెడీ శ్యామూల్‌ను కలిసి శుక్రవారం విన్నవించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కడప అర్జెడీ వ్యామ్యూల్‌ను శుక్రవారం యుటిఎఫ్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు అర్జెడీతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీచర్లందరి ప్రొవిజినల్ సీనియార్టీ జాబితాలో పేర్లు గల్లంతు కావడం, టీచర్ ఇన్ఫర్‌మేషన్ సిస్టం డేటాకు భిన్నంగా వివరాలు వుండటం, సీనియార్టీలో వ్యత్యాసం వుండటం తదితర కారణాలతో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా టీచర్లను గందరగోళంకు గురి చేస్తున్నారన్నారు. అలాగే అభ్యంతరాలు, అప్పీళ్ళు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాల్సి రావడంతో ఉపాధ్యాయులకు పలు రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ, వార్షికోత్సవాలు తదితర కార్యక్రమాలను దృష్టిలో వుంచుకుని అప్పీల్స్ సమర్పణ మండల విద్యా వనరుల కేంద్రాల్లో అందజేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అర్జెడీ శ్యామూల్‌ను కలిసిన వారిలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, మణిగండన్‌లు, జిల్లా సహ అధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు,నాయకులు ఎస్.రెహెనా బేగం, ఎస్‌పి భాషా, పార్థసారధి, మోహన్‌రెడ్డి తదితరులు వున్నారు.

## పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ

**కల్లూరు, మార్చి 7 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్లూరు విద్యార్థులచే డిపిఆర్‌సి (డిస్ట్రిక్ట్ పంచాయతీ రిసోర్స్ సెంటర్) సమన్వయకర్త షణ్ముగం ఆధ్వర్యంలో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీని పాఠశాల నుండి కల్లూరు నాలుగు రోడ్ల కూడలి వరకు వెళ్లి మానవ హారన్ని వేర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, రాజశేఖర్, రుక్మంగధ, వేణుగోపాల్, రేణుక దేవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజ,సచివాలయ సిబ్బంది రేణుక, భరత్, ప్రకాష్, నిరోష, శకుంతల, రోషిని, రోహిణి,సునీల్, శ్రీనివాసులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శరవేగంగా పి'4 సర్వే

**తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త :**

మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో పబ్లిక్ పావర్టీ పార్టనర్ షిప్(4) సర్వేను వేగవంతంగా సర్వే చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఎంపిడిఓ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 27 పంచాయతీల్లో ఉన్న గ్రామాల్లో పి4 సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్ళి పంచాయతీ కార్యదర్శులు ఇంట్లో ఎంతమంది ఉన్నారు. ఎంతమంది ఖాళీగా ఉన్నారు. చదువుకున్న వారు ఎంతమంది, టివి. ఫ్రిజ్జ్, ఏసి,వంటి పరికరాలు ఉన్నాయో లేవా ఇంట్లో వర్క్‌ఫ్రం హోం ఎవరెవరు చేస్తున్నారా అని వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. వీటి వల్ల భవిష్యత్తులో ఎవ్వరికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. కాగా వీడియో కాన్సరెన్స్ ద్వారా డిఎల్‌డిఓ తెలిపారు.

## అన్నదానం సామాజిక బాధ్యతగా భావించాలి

**శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త :**

పుణ్యభూమిగా, కర్మభూమిగా ఘనకీర్తి కలిగిన మన భారతదేశంలో సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన దానం అనేది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు పిలుపునిచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతులు తెలుపుతూ దేవదేవుని ఆశీస్సులుఅందరికీ లభించాలని కోరుతూ శుక్రవారం తెలుగుదేశంపార్టీ బిసి విభాగం నాయకులు ఆధ్వర్యంలో స్థానిక అంబలి స్వామి ఆశ్రమం వద్ద అన్నదానం నిర్వహించారు. భక్తుల సంతృప్తి ప్రధానమే లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్థానిక శ్రీకాళహస్తీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా డిజైన్ చేసి అధికార అనధికార వ్యవస్థలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని ఎక్కడా ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం శుభపరిణామం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్‌రవి, తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, పురపాలక సంగం 18వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరే, బి.గిరిప్రసాద్, సునీల్, వంశీ, భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామంగా కొన్నలి గ్రామం-శరవేగంగా సర్వే

**తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త :** మండలంలోని కొన్నలి గ్రామం రీసర్వేకు సంబందించి పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన విషయం విదితమే. ఈ రెవెన్యూలో రెండు బృందాలను నియమించి రీసర్వేను సక్రమంగా చేపడుతున్నారు. ఎఒ అరుణ్‌కుమార్, ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి, డిఐ రాఘవయ్యలతో పాటు మండల సర్వేయర్ హరనాథ్, సచివాలయ సర్వేయర్ విజయ్ లోకేష్ తదితరులు కలసి గ్రామంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. భవిష్యత్తులో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రీ సర్వే పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎఒ అరుణ్‌కుమార్, ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి, డిఐ రాఘవయ్య, మండల సర్వేయర్ హరనాథ్‌లు తెలిపారు. కాగా మండలంలోని బోనుపల్లి గ్రామంలో రీ వెరిఫికేషన్ జరుగు తోందని ఈ రెవెన్యూ పరిధిలో 953ఖాతాలు ఉన్నాయని వీటిని సక్రమంగా రీ వెఫిరికేషన్ జరుగుతోందన్నారు. ప్రభుత్వం రైతులకు ఎక్కడా భూసమస్యలు లేకుండా చూడాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, మండల సర్వేయర్ హరనాథ్, సచివాలయ సర్వేయర్లు విజయ్‌లోకేష్, రాఘవ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సేవలో రాస్....

**రేణిగుంట మార్చి 7ప్రభాతవార్త**

పేద ప్రజల సేవ చేయడం కోసం రాస్ అనుబంధ సంస్థలు ఎప్పుడు ముందంజలో ఉంటాయని రాస్ చైల్డ్ ఫండ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం వెదల్లచెరువు బాలల రక్షణ కమిటీ, బాలల సంఘం అభ్యర్థన మేరకు వెదల్ల చెరువు గ్రామానికి రాస్ చైల్డ్ ఫండ్ 25వేల రూపాయల విలువైన 24 ఎల్ ఈ డి వీధిలైట్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి గురువారం పంచాయతీ కార్యదర్శి చంద్రికకు అందించారు. ఈ లైట్లు వెదల్ల చెరువు నుండి పంచాయితీ లోని ఎస్టీ కాలనీకి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభాలకు బిగించనున్నారు. దీంతో ఆ మార్గంలో నడిచే పేద ప్రజలకు అనుకూలంగా ఉంటుందని రమేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాస్ సమన్వయకర్త నాగేంద్ర ప్రసాద్ శర్మ, టిడిపి లీగల్ సెల్ నాయకులు న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి, రమేష్, బ్రహ్మయ్య ఆచారి, వెంకటాద్రి యాదవ్, విజయ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సన్నిధిలో సినీనటుడు పృథ్వీరాజ్

**కాణిపాకం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడుపృథ్వీరాజ్‌శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

## గో సంరక్షణ ట్రస్ట్‌కు ఐదు లక్షలు విరాళం

**కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తుడు శుక్రవారం ఐదు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు మురళీకృష్ణ, మహేశ్వరి దంపతులు గోసంరక్షణ ట్రస్ట్‌కు 5,01,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఈఓ పెంచలకిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకన్న ధ్వజారోహణం

**పుంగనూరు రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం వేద పండితుల ఆధ్వర్యంలో ధ్వజారోహణం నిర్వహించారు. సాయంత్రం పెద్ద శేష వాహనంపై శ్రీవారిని భక్తుల దర్శనం కోసం ఉరేస్తారని టీటీడీ అధికారులు తెలిపారు.

## పుష్కరిణి ప్రక్షాళనకు చర్యలు

**పుంగనూరు, మార్చి 7 ప్రభాతవార్త :** చారిత్రక పుంగనూరు కోనేరు నందు నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేసే పనులను హిందూ జాగరణ సమితి శుక్రవారం ప్రారంభించింది. జనసేన నాయకులు డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో నిర్విరామంగా కోనేరు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ న్నట్లు హిందూ జాగరణ సమితి గౌరవ అధ్యక్షులు త్రిమూర్తిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా హిందూ జాగరణ సమితి సభ్యులు, ఎన్.వి.ఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.

## నూతన సెలూన్‌షాపుకు అనుమతించొద్దు

**కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త:** కుప్పం పట్టణం ప్యాలస్ రోడ్‌లో నూతనంగా ప్రారంభించనున్న సెలూన్ షాప్‌కు అనుమతించరాదని కోరుతూ కుప్పం నాయీబ్రాహ్మణులు శుక్రవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. ఈ షాపు తెరిస్తే కులవృత్తి చేసుకునే తామంతా రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కడ పి.డి. ఈవిషయంగా కుప్పం డిఎస్పీ పార్థసారథిని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘ నేతలు మంజునాథ్, హరి, దేవ, చంద్రశేఖర్, మంజు, లక్ష్మణ్, గిరిబాబు, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

## వన్‌ఎంవన్‌బి సంస్థచే 11న కుప్పంలో జాబ్ మేళా

**కుప్పం,మార్చి 7 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పంలో ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన వన్‌ఎంవన్‌బి సంస్థ అధ్వర్యంలో ఈనెల 11వతేది కుప్పం కడ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల పరిధిలో ఉన్న సుమారు 500మందికి తొలివిడత ఉద్యోగావకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. సౌరశక్తి, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికా ం, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ విద్యారంగాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు కడ అధ్వర్యంలో మహిళా దినోత్సవం

**కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) అధ్వర్యంలో శనివారం కుప్పం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఈ కార్యక్రమంకు మిస్ యూనివర్స్ ఆంధ్రగా ఎంపికైన కుప్పం యువతి కుమారి చందన జయరాం, హైదరాబాద్ మిల్లెట్ బ్యాంక్ ఫౌండర్ ఛైర్మన్ విశాలాక్షి, ఇతర ప్రముఖులు హాజరవుతారన్నారు.

## దొరస్వామినాయుడుకి ఘన నివాళులు

**కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త :**

పిఇఎస్ విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎంఆర్ దొరస్వామి నాయుడు మృతి పట్ల శుక్రవారం కుప్పం తెదేపా కార్యాల యంలో ఘన నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ దొరసా ్వ మి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భం గా ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కోరికమేరకు కుప్పంలో 750పడకలతో పిఇఎస్ వైద్యకళాశాల ఆస్పత్రిని లాభాపేక్ష లేకుండా స్థాపించిన మహనీయుడు దొరస్వామి అన్నారు. అనంతరం ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సిఎం పిఎ మనోహర్, రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, నేతలు రత్నప్ప, బిఎంకె రవిచంద్ర, సత్యేంద్రశేఖర్,అశోక్‌మోహన్‌రావు, రామచంద్ర నాయు డు తదితరులు బెంగళూరుకు వెళ్లి దొరస్వామి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్కుగం, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు సోమశేఖర్, ఎంఆర్ సురేష్, తెలుగుమహిళ అధ్యక్షురాలు అనసూయ, మైనార్టీనేత హిదయతుల్లా,నేతలురవినాయక్,ఉయ్యాల జయరాంరెడ్డి, జయరాంనాయుడు పాల్గొ న్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడివో

**వెదురుకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు శుక్రవారం ఎంపిడివో అమర్నాథ్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒక్క సారి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల సమీక్ష కొరకు నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి బండి నాగరాణి అధ్యక్షతన జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంకు హాజరుకాని అధికారుల పై చర్యలు తీసుకోవలసివస్తుందన్నారు.

## మామిడి రైతులకు శిక్షణ

**ఎర్రావారిపాలెం, మార్చి 7 ప్రభాతవార్త:** యర్రావారిపాలెం మండలం, గడ్డం వారి పల్లె సిద్దేశ్వర రైతు సంఘం కలెక్షన్ సెంటర్‌లో మామిడి రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన అధికారి దశరథరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో పూత, పిందె సమయంలో వచ్చే చీడపీడలు, యాజమాన్య పద్ధతులు, ఫ్రూట్ కవర్ల వాడకం వంటి వాటిపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది మామిడి మార్కెటింగ్ లో ఇంకా ప్రగతిని సాధించేలా ఇన్ఫ్రాస్ట్రక్చర్ రైతులకు అందుబాటులో ఉందన్నారు. నాణ్యమైన మామిడిపండ్లు రావడమే లక్ష్యంగా చేసుకొని కవర్లు తొడగాలన్నారు. ఒక హెక్టార్ కి మామిడి కవర్లు కడితే రాయితీ రూ.10 వేలు వస్తుందని తెలియజేశారు. అలాగే కే.వి.కే శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ మామిడి పిందే కట్టడం మొదలైందని, నీటి తడులను ఇవ్వాలని అన్నారు. ఎక్కువ మోతాదులో నీటి తడులు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖా అధికారులు సుబ్బారెడ్డి, మండల ఉద్యాన వన శాఖ అధికారి శివకుమారి, వ్యవసాయ శాఖ అధికారి ఖాదర్ భాష, రైతు సంఘం చైర్మన్ రాజారెడ్డి, కోశాధికారి చిట్టిబాబు నాయుడు, రైతు సేవ కేంద్రం సిబ్బంది యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు రైతులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు మినరల్‌మిక్చర్ పంపిణీ

**వెదురుకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త :** పాడి రైతులకు లేగదూడలు పోషణ కొరకు మిండల్‌మిక్చర్,పెరుగుదలకు టానిక్ పంపిణీ చేశారు. మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయితీ పరిధిలోగల తెట్టుగుండ్లపల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్‌మిషన్ పథకంలో భాగంగా లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు గోవిందయ్య మాట్లాడుతూ లేగదూడలకు సరైన సమయంలో పాలు వదలడం వలన త్వరగా పౌష్టికంగా ఎదుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పశుసంవర్ధక శాఖా ఉపసంచాలకులు బాలసుబ్రమణ్యం, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని ఇంట...మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అభిమాని అయిన పోస్ట్ కృష్ణమూర్తి ఇంటిని సందర్శించాడు. ఆసుపత్రి కమిటీ మాజీ ఛేర్మన్ కళ్యాణ్ భరత్ తండ్రి పోస్ట్ కృష్ణమూర్తి రెండు రోజుల క్రితం పదవీ విరమణ చేశారు. దీంతో కృష్ణమూర్తి దంపతులను మంత్రి పెద్దిరెడ్డి దుశ్శాలవాలతో సత్కరిం చారు. మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్ప, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, మాజీ ఎంపిపిలు కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, వైకాపా నాయకులు కృష్ణమూర్తి, కొండవీటి నాగభూషణం, కదిరి ఇషార్ అహ్మద్, తొండా శ్రీరాములు, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వమాతా జగజ్జననీ వైష్ణవీదేవీ

**చౌడేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:** విశ్వమాతా జగజ్జననీ అంటూ భక్తులు స్వయంభు వైష్ణవీదేవీ మాతను స్మృతించారు. పుదిపట్లలోగల ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు చేరుకొన్నారు. ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయం ప్రాంగణంలోని కాలభైరవుడు, ఆంజనేయస్వాములకు విశేషాభిషేకం, అలంకరణ గావించారు. అనంతరం నిర్మాణదాత వినోద్‌కుమార్‌రెడ్డిచే పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## గంగా భవానీకి రాహుకాలాభిషేకం

**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 7 ప్రభాతవార్త :** శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాబి .షేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగఅ అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ సస్పెన్షన్ హైకోర్టు కొట్టివేత

**-యధావిధిగా కొనసాగించాలని ఆదేశాలు జారీ**

**కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త:** ఉద్యోగంలో ప్రవేశానికి...ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు దృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారనే అభియోగంపై రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు దేవస్థానం ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ సస్పెన్షన్ ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు కొట్టివేస్తూ వెంటనే అతన్ని విధుల్లోకి తీసుకోవాలని దేవస్థానం అధికారులను ఆదేశిస్తూ శుక్రవారం ఉత్వర్వులు జారీ చేసింది. దేవస్థానం ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న సోమశేఖర్ గురుకుల్ దేవస్థానంలో ఉద్యోగంలో చేరేందుకు, అనంతరం ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు దృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికంగా వున్న న్యాయవాది దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు దేవస్థానం అధికారుల నివేదిక ఆధారంగా గత అక్టోబర్ 28న సోమశేఖర్ గురుకుల్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దీనిపై సోమశేఖర్ గురుకుల్ హైకోర్టును ఆశ్రయించడంతో అతనిపై వున్న సస్పెన్షన్‌ను కొట్టివేస్తూ యధావిధిగా కొనసాగించాలని ఉత్వర్వులు జారీ చేసింది. అలాగే అతనిపై ఫిర్యాదుదారుని సమక్షంలో పూర్తి విచారణ జరిపి విచారణ నివేదిక ఆధారంగా చట్టపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుని కేసును ముగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీనిపై కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్‌ను వివరణ కోరగా సోమశేఖర్ గురుకుల్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు, కోర్టు ఆదేశాల మేరకు ఆయనను ప్రధాన అర్చకులుగా కొనసాగిస్తూ వెంటనే విధుల్లోకి తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కేంద్రప్రభుత్వ దుకాణాల్లోనే చౌకధరలకు మందులు

***తొట్టంబేడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*** కేంద్రప్రభుత్వ మందుల దుకాణాలునందు పేద ప్రజలకు చౌకధరల్లో మందులను ఉపయోగిం చుకోవాలని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా.ఆనంద్‌కుమార్ తెలిపారు ప్రధాన మంత్రి జన్‌ఔషదిక్ దినోత్సవంలో భాగంగా తిరుపతి డ్రగ్ కంట్రోల్ కార్యాలయం, అసిస్టెంట్‌డైరెక్టర్ హరి ప్రసాద్ సూచనల మేరకు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల నందు ప్రధాన మంత్రి జన్ ఔషదిక్ కేంద్రం ఆధ్వర్యంలో జన ఔషద మందులపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ విజయలక్ష్మి, శ్రీకాళహస్తి మెడికల్ అసోసియన్ వైస్ ప్రెసిడెంట్ చక్రపాణీలు విచ్చేశారు. ఈసందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మద్యతరగతి మరియు పేద ప్రజలకు అనుగుణంగా అతి తక్కువ ధరలో ప్రధాన మంత్రి జన ఔషధీ మందులు ఇస్తారన్నారు. అనంతరం సూపరింటెండెంట్‌ను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు, రేపు పన్నుల వసూలు కౌంటర్లలో చెల్లింపు

**చిత్తూరు రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:**

చిత్తూరు నగర పాలకసంస్థ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూళ్ళ కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో సెలవు రోజుల్లోను కౌంటర్లు పని చేస్తాయని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల అభ్యున్నతికి విద్య క్రీడల్లో రాణింపు కీలకం

**తిరుపతి విద్య, మార్చి 7 ప్రభాతవార్త :**

Recognised by the
Tirupati
29th

## అక్రమ ఇసుక రవాణాపై విఆర్ఓలదే బాధ్యత : ఆర్‌డిఓ

**చంద్రగిరి, మార్చి 7 ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రావాణా జరిగితే అందుకు విఆర్ఓలే బాధ్యత వహించాల్సి వుంటుందని ఆర్‌డిఓ రామ్మోహన్ తేల్చిచెప్పారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఇసుక అక్రమ రవాణాపై సమీక్షించారు. నిరుపేదలు తమ సొంతింటి కలను సాకారంలో చేసుకునేందుకు ప్రభుత్వం ఎంతో ఉన్నతంగా ఆలోచించి ఇసుకను ఉచితంగా తీసుకెళ్ళేందుకు అనుమతించినట్లు తెలిపారు. అయితే జెసిబి, ఇటాచీలతో టిప్పర్లకు లోడ్ చేసుకుని వెళ్ళడం చట్టవిరుద్ధమన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ దివాకర్, ఈడిటి మహేశ్వరి, ఆర్ఐ భాస్కర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

## ఈశ్వర్ రెడ్డి మృతదేహానికి పలువురి నివాళి

**రామచంద్రాపురం, మార్చి 7 ప్రభాతవార్త:** నెన్నూరు గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి ఫౌల్ట్రిఫామ్స్ అధినేత ఈశ్వర్ రెడ్డి (50) మృతదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. శుక్రవారం వేకువజామున ఆకస్మికంగా గుండెపోటుకు గురై నిద్రలోనే శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. సమాచారం అందుకున్న వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామానికి చేరుకుని ఈశ్వర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చంద్రన్న ప్రభుత్వంలో మహిళలకు అగ్రస్థానం : ఎమ్మెల్యే

**కేవీబీ పురం, మార్చి 7 ప్రభాతవార్త:** సృష్టికి మూలం మహిళ అంటూ ఎమ్మెల్యే ఆదిమూలం కీర్తించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ సమాజం ప్రగతికైనా మహిళల అభ్యున్నతే కొలమానమని, సూపర్‌సిక్స్ పథకంద్వారాచంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు.

## బీసీ కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలు

**కేవీబీ పురం, మార్చి 7 ప్రభాతవార్త:** కేవీబీ పురంలో రేపు ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీసీ కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పాస్‌పోర్టు ఫోటోతో ఒరిజినల్ ధృవపత్రాలు ఎంపీడీవో కార్యాలయానికి తీసుకురావాలని తెలిపారు.

## చేనేత కార్మికులు గిట్టుబాటు ధర కోసం ధర్నా

**పుత్తూరురూరల్, మార్చి 7 ప్రభాతవార్త:** చేనేత కార్మికులకు గిట్టుబాటు ధర కల్పించాలని పుత్తూరులో పుత్తూరు చేనేత కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు పుత్తూరుకు సంబంధించిన చేనేత కార్మికులు సుమారు 500 మగ్గాలు ద్వారా పావులు ఉత్పత్తిదారులు నుంచి పావును తెచ్చి దుస్తులుగా తయారు చేసి ఇస్తారని,పుత్తూరు చేనేత కార్మికులకు అందుకు గాను దుస్తులు తయారు చేయడానికి కూలీగాఒక గజానికి 12 రూపాయలు ఇస్తూ ఉండేవారని, కానీ ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో కరెంటు బిల్లు విపరీతంగా పెరగడం వల్ల తయారీ దారులకు(కూలీ దారులకు) ధర గిట్టుబాటు కావడం లేదని వారు వాపోయారు.

## నిత్యాన్నదానం కోసం కూరగాయలు వితరణ

**శాంతిపురం, మార్చి 7 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)వారు నిర్వహించే నిత్యాన్నదానం కార్యక్రమం కోసం శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు అధ్వర్యంలో శుక్రవారం సుమారు తొమ్మిది టన్నులు, కాణిపాకం ఆలయానికి రెండుటన్నుల కూరగాయలను వితరణగా అందించారు. జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు వాహన పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిధర్ సాయి, తరుణ్, సుధాకర్‌రెడ్డి, లోకనాథరెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలకు రాయితీపై ఇ- సైకిళ్లు పంపిణీ

**రామకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త:** స్థానిక స్త్రీశక్తి భవనంలో మహిళా దినోత్సవం సందర్భంగా చిరువ్యాపార మహిళలకు ప్రభుత్వం తరపున రాయితీతో అందిస్తున్న ఇ -సైకిళ్లను పంపిణీ చేశారు. నేతలు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాల్లో లబ్దిపొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర నేతలు మునస్వామి, పట్ర నారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు నరసింహులు, రామూర్తి, చిన్నికృష్ణ, చలపతి, సీతాపతి, హరీష్, కామరాజునాయక్, గంట్లప్పగౌడు, నాగభూషణం, మనోహర్, బాలరాజు, రఫీ, సుబ్రి, వెంకటరమణ పాల్గొన్నారు.

## చిన్నతనం నుంచే విద్యార్థులు ఇష్టపడి చదవాలి : గౌనివారి

**శాంతిపురం, మార్చి 7 ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుంచే ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక రాయల్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలన్నారు. విద్యార్థులు ఓ లక్ష్యం ఎంచుకుని ముందుకుసాగాలన్నారు. కరస్పాండెంట్ రాఘవన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ, చలపతి, రమేష్, ఆంజనేయరెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ కేసులో ఆరు మందికి జరిమానా

**తిరుపతి కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 6 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున మొత్తం రూ.60,000ల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి వెల్లడించారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్పి హర్షవర్ధన్ రాజు అన్నారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 6మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 6 మందికి 60,000 జరిమానా విధించినట్లు తెలిపారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## నేడు జిల్లా జూడో జట్టు ఎంపిక

**తిరుపతి క్రీడ, మార్చి 7 ప్రభాతవార్త :**

జూనియర్ జూడో జట్టు ఎంపిక ఈ నెల 8వ తేది శనివారం శ్రీనివాస స్పోర్ట్ కాంప్లెక్‌లో తిరుపతి జిల్లా జట్టును ఎంపిక చేస్తున్నట్లు కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు 2005 నుండి 2010 లోపు జన్మించినవారు ఉండాలన్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీనివాస, ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలో పాల్గొంటారు. ఇతర వివరాలు కోసం గోపి 9059606346 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## మై మామ్స్ ఇజ్ మై ఫస్ట్ టీచర్!

**రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త :**

మై మామ్ ఇజ్ మై ఫస్ట్ టీచర్ అంటూ రేణిగుంట శ్రీ చైతన్య ప్రీ ప్రైమరీ చిన్నారులు ముద్దు ముద్దుగా చెప్పిన మాటలు అందర్ని ఆశ్చర్యానికి గురిచేసాయి. రేణిగుంట పట్టణం శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సురేష్‌బాబు,ప్రిన్సిపల్ చారుమతి, డీన్.గోవర్ధన్‌రాజు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ముగ్గురికి తీవ్ర గాయాలు..**

***రేణిగుంట,మార్చి 7 ప్రభాతవార్త :*** రేణిగుంట మండలం గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో పాపా నాయుడుపేట క్రాస్ యోగానంద కాలేజీ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది. పాపా నాయుడు పేట క్రాస్ వద్ద మినీ లారీ అదుపుతప్పి రోడ్డు మధ్య ఉన్న డివైడర్ పైకి ఆగకుండా పరుగులు తీసింది. మినీ లారీ సృష్టించిన బీభత్సంలో డివైడర్ పై మట్టి పనులు చేస్తున్న రమణమ్మ (45), తిరుపాలు (50), శైలజ, సత్యమ్మ, సరోజమ్మలపై దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రమణమ్మ అక్కడికక్కడే మృతిచెందగా తిరుపాలు ఆసుపత్రిలో చికిత్స పొందు మృతి చెందాడు. మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. రూరల్ సీఐ మురళీకృష్ణ ఆదేశాల మేరకు గాజుల మండ్యం ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

**కేవీబీ పురం, మార్చి 7 ప్రభాతవార్త:**

పరిసరాల పరిశుభ్రతే మనందరి లక్ష్యమని సిద్దు నాయుడు కండ్రిగ సర్పంచ్ రాజేష్ అన్నారు. మండలంలోని సిద్దనాయుడు కండ్రిగ గ్రామ పంచాయతీలోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మునేంద్ర, మాజీ సర్పంచ్ వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**పాకాల, మార్చి 7 ప్రభాతవార్త :** పాకాల మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందు వరుసలో నిలబడాలని వాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు రమేష్ కుమార్ సూచించారు. శుక్రవారం మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన పార్థసారథి నాయుడు మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీల సమస్యలకు నిజమైన పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళా విభాగం సమన్వయకర్త డా.మాధవి మాట్లాడుతూ విద్యుత్ ద్వారా మహిళలకు తమ హక్కుల పట్ల అవగాహన, ఆర్థిక స్వావలంబన, ఆత్మగౌరవం పెంపొందతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం పిఓ మాసులామణి, అధ్యాపకులు చిట్టి కళావతి, రమణమ్మ,ఈశ్వర బాబు, ఆదిశేఖర్ రెడ్డి, మోహన్ బెహరా,విష్ణుప్రియ,నాగమణి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.30ల కరెంటు బిల్లుకు రూ.312లు ట్రూఅప్ చార్జిలా?

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త :**



విద్యుత్ శాఖ తీరుతో సామాన్యుడు సతమత మౌతున్నాడు. ఓ వైపు విద్యుత్‌శాఖ విద్యుత్ చార్జీలను పెంచమంటూ మరో వైపు ట్రూఅప్ చార్జీల పేరుతో దడ పుట్టిస్తున్నారని వాపోతున్నారు. శ్రీకాళహస్తికి చెందిన ఓ విద్యుత్ వినియోగదారుడు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాను వాడిన కరెంటు 11 యూనిట్లు దీనికి బిల్లు రూ.30లు.అయితే ఈ బిల్లుతో పాటు ట్రూఅప్ చార్జీలంటూ రూ.312లు కలసి చేతికి బిల్లు అందించారు. ఇంకా మూడు నెలలు ట్రూఅప్‌చార్జీలు చెల్లించాలంటున్నారు. ఇదేమి చొద్యం మీరు కరెంటు బిల్లులు తగ్గించకుంటే పర్వాలేదు. కానీ ఇతర చార్జీల పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారని వాపోతున్నారు.

## రంజాన్ ఉపవాసాలు ఆరోగ్యరీత్య శ్రేష్టమైనది

**-జకాత్ నిరుపేద ముస్లింలకు మాత్రమే ఇవ్వాలి!**

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త :**

పవిత్రమైన రంజాన్‌మాసంలో ఉపవాస దీక్షలు ప్రతి ముస్లింపై అల్లాహ్ తప్పని సరి చేశారని హాఫీజే ఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో రంజాన్ నెల మొదటి శుక్రవారం క్రిక్కిరిసిన ముస్లిం సొదరులు నమాజు ఆచరణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉపవాస దీక్షలకు సంబందించి దివ్యహదీసుల్లో పేర్కొన్న అంశాలను వివరించారు. ఇది ఆరోగ్యరీత్యా ఎంతో మంచిదని శాస్త్రాలు చెబుతున్నాయని వివరించారు. అలాగే రంజాన్‌మాసంలో ఒక్కొక్క నమాజుకు 70రెట్లు పుణ్యం అధికంగా లభిస్తుందన్నారు. ఉపవాసదీక్షలు ఆచరించే వారు నియమనిబంధనలను పాటించాలన్నారు.

## దేశం నేతను పరామర్శించిన జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుమ్మడి దశరధాచ్చారి అనారోగ్యంతో తిరుపతి లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన్ను శుక్రవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట తో పాటు ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని పార్టీకి సేవలందిం చాలని కోరారు. ఆమెతో పాటు కోట చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ఈద్‌గాహ్‌కు సిమెంటు వితరణ

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తి జామియా మస్జిద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఈదుల గుంట ఈద్‌గాహ్ నిర్మాణానికి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేసారు. అంతేకాక శుక్రవారం ఓ దాత సిమెంటును వితరణగా అందించారు. రంజాన్‌మాసం సందర్భంగా మైనారిటి నాయకుడు షేక్ జహీర్ అహమ్మద్ తన వంతు బాధ్యతగా ఈద్‌గాహ పనుల కోసం 40 సిమెంటు బస్తాలను పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు సారధ్యంలో అందించారు. కార్యక్రమాల్లో కంతారమేష్, విజయ్, జీలాని,అబ్దుల్ కరీం, బషీర్‌సాహెబ్, కరీం, అంజద్ సాహెబ్‌లు పాల్గొన్నారు

## పురాతన వస్తుప్రదర్శన

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలోని విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పురాతన వస్తు ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, కండ్రిగ ఉమలు హాజరై విద్యార్థుల్లోని సృజనాత్మకతను పరిశీలించారు. విద్యార్థులు 30నుంచి 100 సంవత్సరాల ముందువాడిన పురాతన రాగి,ఇత్తడి, కంచు, చెక్క,రాగి ఇత్తడి నాణెములను ప్రదర్శించారు. అతిథులకు పాఠశాల ప్రిన్సిపల్ రామ్ ఉమాసింగ్ స్వాగతం పలికారు. విద్యార్తులు తమ ఇంటిలో ఉపయోగించిన పురాతన కాలం నాటి నాణెములు,వస్తువుల్ని సేకరించి ప్రదర్శించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులకుమన పూర్వ చరిత్ర తెలియాలని చంద్రప్ప వివరించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్న పాఠశాల మేనేజ్‌మెంట్‌ను అభినందించారు.

## ఎస్‌జిఎస్‌ఆర్ట్స్ కళాశాలలో మహిళా దినోత్సవం.

**తిరుపతి విద్య,మార్చి 7 ప్రభాతవార్త :** శ్రీ గోవింద రాజ స్వామి ఆర్ట్స్ కళాశాలలో ఉమన్ ఎంపవర్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ డా.బి సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ, మహిళ లేనిదే సృష్టే లేదు వేదానికి ఓంకారమేలాగో ఈ సృష్టికి మహిళ కూడా అలాగే మహిళ అంటే భూమాతగా, సహనమూర్తిగా, త్యాగశీలిగా కీర్తింపదగినది. భారతదేశానికి పౌరుషము, ఓర్పు అను రెండు గుణాలు ఏ విధంగా చిహ్నంగా ఉన్నాయో, అదేవిధంగా భారత స్త్రీలు ఈ దేశానికి వెన్నుముకలా ఎన్ని సమస్యలు వచ్చినా ఓర్పుతో, నేర్పుతో నెట్టుకొస్తూ అవసరానికి అనుగుణంగా పోరాటం చేస్తూ ఒక గొప్ప యోధురాలి లాగా పోరాడుతూ పౌరుషాన్ని ప్రదర్శిస్తుంది అని మహిళ యొక్క గొప్పతనాన్ని గూర్చి చక్కని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమన్ ఎంపవర్మెంట్ కమిటీ మెంబర్స్ డా.బి.ఉమామహేశ్వరి,డా. అ.వెంకటరమణమ్మ, డా. వసంతకుమారి,పి.సృజన, డా. జి.మంజుల, డా. న్.జయలక్ష్మి,అధ్యాపక బృందం,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన మహిళా వర్సిటీ విద్యార్థినులు

***తిరుపతి విద్య,మార్చి 7 ప్రభాతవార్త :*** నోయిడా అమిటీ వర్సటీలో జరిగిన జాతీయ స్థాయి యువజ నోత్సవాలలో పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు ఫైనార్ట్స్ విభాగంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కల్చరల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శైలేశ్వరి ఆధ్వర్యంలో పోటీలలో పాల్గొన్న విద్యార్థుల బృందం పలు విభాగాలలో సత్తా చాటింది. ప్రధానంగా మైమ్స్ విభాగంలో ప్రత్యూష, మోనిక, బాను, చంద్రజ్యోతి, మీనాభాను, శివని, కీర్తి సత్తా చాటగా, స్కిట్ విభాగంలో నీలియ, సత్య భార్గవి, సువర్ణేశ్వరి, సాత్విక, నిహారిక విజేతలుగా నిలిచారు. ప్రతిభచూపిన విద్యార్థినులు వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజిని, అధ్యాపకులు అభినందించారు

## ఘనంగా చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు

తిరుపతి విద్య, మార్చి 7 ప్రభాతవార్త : తి.తి.దే ఉద్యోగుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ, నాయకులుగా అందరీ అభిమానం పొందుతూ, ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ,ఎందరినో నాయకులుగా ప్రోత్సహిస్తూ, సమస్య ఉన్న వారికి చిరునామాగా మారి,సంస్థనే తన కుటుంభంగా భావించి అందరికీ అందుబాటులో ఉండే యువ నాయకులు చీర్ల కిరణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంకీపురం పవన్. ఈ సందర్భంగా వారి నివాసం వద్ద ఉద్యోగులు టపాకాయలు పేల్చి,గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేసిన ఉద్యోగులకు తి.తి.దే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## జీతాలు ఇప్పించాలని...

**గాంధీపురం పారిశుధ్య కార్మికుల ధర్నా**

**తిరుపతిరూరల్, మార్చి7 ప్రభాతవార్త:** గాంధీపురం గ్రామ పంచాయతీలో పని చేసే కార్మికులకు జీతాలు చెల్లించాలని, కార్మికులు విధులు బహిస్కరించి ధర్నా చేపట్టారు. గాంధీపురం కార్మికులు తమ జీతాలు ఇప్పించాలని శుక్రవారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ రామచంద్ర, డిఎల్‌పిఓ సురేష్‌నాయుడును కలిసి వినతిపత్రాలు అందజేసారు. గత రెండు నెలలు దాటి మూడో నెల గడుస్తున్నా పంచాయతీ కార్యధర్శి జీతాలు పెట్టలేదని...పంచాయతీలో అధికార కూటమి నేతల వ్యవహార శైలి, ప్రస్తుత సర్పంచ్‌కి మధ్య సయోధ్య లేనందున ప్రతినెల కార్మికులకు జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో ఏవిధంగా పనిచేసే కార్మికులకు జీతాలు చెల్లించారో, అదే తరహాలో ప్రస్తుతం కూడా జీతాలు ఇవ్వాలని ఇన్‌చార్జి సర్పంచ్ మన్నూరు లక్ష్మీశివను కోరారు. మండలం ఎక్కడా జరగని విధంగా గాంధీపురంలోనే ఇలా జరుగుతుందని కార్మికులు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్/వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టియు) రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామయ్య, జిల్లా ప్రధాన కార్యధర్శి రాము, కోశాధికారి కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నాగభూషణం పాల్గొన్నారు.

## వేసవితాపానికి చల్లచల్లగా...!

**-గజరాజుకు నీటినిచల్లుతున్న మావటి**

***తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:*** వేసవి కాలం ఆరంభంలోనే సూర్య్ర పతాపం తీవ్రంగా ఉంది. మార్చి మొదటివారంలోనే తిరుమలకొండపై కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 32డిగ్రీలు నమోదు అవుతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో స్వామి సేవలో పాల్గొనే గజరాజులు ఎండవేడికి ఇబ్బందిపడుతున్నాయి. గోశాలలో మావటి చల్లనినీటిని గజరాజులకు చల్లి కాస్త ఉపశమనం కలిగిస్తున్నారు. నడకమార్గాల్లో చలువపందిళ్ళువేసి భక్తులకు కొంత ఊరటనిచ్చేలా చూస్తున్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

***తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:*** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం బోర్డు సభ్యుడు నర్శిరెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలోవేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడిఆలయఅధికారులుస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## హాస్టళ్ళ పనులను నాణ్యతతో చేపట్టాలి:జిల్లా కలెక్టర్

**తిరుపతి కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో అవసరమైన మరమ్మతులకు సంబంధించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ వసతి గృహాలకు అవసరమైన అన్ని మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. వారి వారి పరిధిలోని హాస్టళ్ళకు అవసరమైన నిధుల అంచనాలను వేసి ఓ నివేదికను పంపాలన్నారు. ఎక్కడా కాని హాస్టళ్ళల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు, బాలబాలికలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. దీనిపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రం కుమార్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యూ ఐడీసీ బాల సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి బాలాజీ న

## గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల దరఖాస్తులు

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో 2025 – 26 సంవత్సరం గాను ఐదు, 6,7,8 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల ప్రవేశానికి ఈనెల 31వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ జె సి ప్రిన్సిపాల్ శారదభాయ్ చౌదరి తెలిపారు. కళాశాలలో ప్రవేశానికి ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో సందర్శించాలని తెలిపారు.

## వైసీపీ పాలనలో మహిళలకు ప్రాధాన్యత : నేదురుమల్లి

వాకాడు, మార్చి 7 ప్రభాతవార్త : 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించి అమలు చేసిన ఘనత జగన్కే దక్కుతుంది. వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముందస్తు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వములో జగన్మోహన్రెడ్డి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి అమలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఆయన వెంట వాకాడు ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగూర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, రవి కుమార్, గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## జగన్ను కలిసిన వైఎస్సార్టీయుసి జిల్లా అధ్యక్షుడు

తడ, మార్చి 7 ప్రభాతవార్త: తడ మండలం తడకండ్రిగకు చెందిన బోడిలింగాల పాడు జయకుమార్ రెడ్డి ఇటీవల వైఎస్సార్టీయుసి జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు. తాడేపల్లిలో వైఎస్సార్టీయుసి రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతమ్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, ఇతర పార్టీ నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ను కలిశారు. ఈ సందర్భంగా జగన్కు జయకుమార్రెడ్డి పుష్పగుచ్చం అందించారు. అనంతరం వైఎస్సార్టీయుసి క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

## బీజేవైఎంచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గూడూరు, మార్చి 7 ప్రభాతవార్త: భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో స్థానిక గూడూరు పట్టణంలోని సన్ రైస్ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కోటాస్ సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన కోరారు. దేశంలో ప్రస్తుత రాష్ట్రపతి అదే విధంగా ఆర్థిక శాఖ మంత్రి మహిళలు ముందుకు రానిస్తూ దేశాన్ని ముందుకు నడుపుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరో అతిథి ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపల్ రూపవతి మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం నింపిన ఝాన్సీ లక్ష్మిబాయిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని ఆమె పిలుపునిచ్చారు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో గొప్ప పాత్ర స్త్రీ పాత్రని, సృష్టికి మూలం స్త్రీ అని అందుకే మహిళా మూర్తులను గౌరవించడం మన సంప్రదాయం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్రెడ్డి, బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు బాలమణి, కళాశాల అధ్యాపకులు కీర్తన, సునీత, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రణయ్, సూర్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం కలిసిన పాశం

గూడూరు, మార్చి 7 ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాలలో భాగంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కలిసారు. నియోజక వర్గంలో ఉన్న దేవాలయాలకు ఉన్న కమిటీలను త్వరగా రద్దు చేయాలని, దేవాలయంలకు దూప ద్వీప నైవేద్యం కింద రావలసిన నిధులను, చిల్లకూరు మండలం, వేళ్ళపాలెం గ్రామంలోని మట భీమేశ్వరస్వామి దేవాలయంకు నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. ఆలయాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు

గూడూరు, మార్చి 7 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని జాతియ రహదారి పైన శుక్రవారం గూడూరు డిఎస్పి గీతా కుమారి రూరల్ ఎస్సై మనోజ్ కుమార్తో కలిసి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రైడే సందర్భంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రాంగ్ రూట్లో వాహనాలు నడపకూడదని వారు తెలియజేశారు. రాంగ్రుట్ల వస్తున్న ఒక జెసిపి నాలుగు మోటర్ బైకులును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి!

గూడూరు, మార్చి 7 ప్రభాతవార్త : పురిటి పాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీ నుండి సుమారు నాలుగు కిలో మీటర్ల దూరంలో గూడూరు సుబ్బారావు వరి పొలాన్ని ఆనుకుని ఉన్న పంబలేరు కాలువలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి పంబలేరు కాలవ ఎడమ కట్టకు ఆనుకొని నీటిలో బోర్లా పడి ఉండడంతో స్థానికులు గమనించి గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సమాచార ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ వివరాలు మేరకు సుమారు 30– 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. అతని శరీరంపై నల్లని ప్యాంటు, నలుపు రంగు, తెలుపు రంగు, పసుపు రంగు కలిగిన ఫుల్ హాండ్స్ గడుల చొక్కా ధరించి ఉన్నాడు. ఆ వ్యక్తి సుమారు 34 రోజుల మధ్య చనిపోయి ఉండవచ్చు. మృతదేహం గురించి సమాచారం తెలిసినవారు వెంటనే గూడూరు రూరల్ పోలీస్ వారికి, ఎస్ఐ నెంబర్ 9440796344కు తెలియజేయాలని ఎస్ఐ తెలిపారు.

## ఎన్బికెఆర్లో ఎంట్రప్రెన్యూర్ షిప్ అవగాహన

కోట, మార్చి 7 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్లోని ఎన్బికెఆర్ ఐఎస్టిలో శుక్రవారం ఈడీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్ షిప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎల్ఎన్ కుమార్, డిఎస్ఓ అనిల్కుమార్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంటర్ప్రైజెస్కు కావలసిన అర్హతల గురించి వివరించారు. ప్రాజెక్టు డాక్యుమెంట్లు, ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. మినీస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్, మీడియం సెక్టార్లలో పరిశ్రమల స్థాపనకు కావలసిన వివిధ స్కీంలను వివరించారు. దేశంలో రాబోయే రోజుల్లో ఎంట్రప్రెన్యూర్షిప్ ద్వారా ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబడటానికి ప్రస్తుతం విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవస్థాపకత గురించి రాష్ట్రప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు పరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్రెడ్డి, ఈడీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషందర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సోషల్ ఆడిట్ గ్రామసభలు

తడ, మార్చి 7 ప్రభాతవార్త: తడ మండలంలోని వివిధ గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణపై అధికారులు సోషల్ ఆడిట్ జరుపు తున్నారు. అవసరమైన చోట్ల గ్రామసభలు కూడా నిర్వహిస్తూ ఉపాధి హామీ కూలీల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో కూడా సిబ్బందితో సమావేశాలు జరిపారు. ఎంపిపి కొళవి రఘురెడ్డి, ఎంపిడిఓ ఎం.విజయకుమార్, ఇతర శాఖల అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: ఏడిఏ

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త: వ్యవసాయ సహాయక సంచాలకుల పరిధిలో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు ఏడిఏ డాక్టర్ ఎం నాగార్జునసాగర్ తెలిపారు. వెంకటగిరిలోని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. వెంకటగిరి మండలంలో ఏడు, దక్కిలి మండలంలో ఐదు, బాలాయపల్లి మండలం 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు దళాల్లో చేతుల్లో నష్టపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ కాలేజీ అధ్యాపకులు జవాబుదారీగా వుండాలి

పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న అధ్యాపకులంతా జవాబుదారీ తనాన్ని కలిగి వుండాలని ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. కాలేజీలో శుక్రవారం అకడమిక్ ఆడిట్ జరిగింది. ఇందులో భాగంగా కాలేజీలో విద్యా కార్యక్రమాలు, విధి, విధానాలు, విద్యా సంబంధ ప్రక్రియలు క్రమబద్ధంగా మూల్యాంకనం చేయడానికి కాలేజీ విద్యా శాఖకు చెందిన ఇద్దరు అధికారులు కాలేజీలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీల, డాక్టర్ మాలతి కాలేజీకి సంబంధించిన అన్ని విభాగాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయంలోని వసతులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. సంబంధిత ఫైళ్లను పరిశీలించారు. తనిఖీ అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎగ్జిట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం కాలేజీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగ్గా వుండేందుకు తగిన సూచనలు చేశారు. ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాస నిర్మాణం, ఉన్నత విద్య అవకాశాలకు సంబంధించిన పలు కార్యక్రమాలను కాలేజీలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ పి.సుజన, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కోటేశ్వరయ్య, వి.వీరయ్య పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాణిపాకం హుండీల ద్వారా 1.41 కోట్లు ఆదాయం

కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.41 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. శుక్రవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 24 రోజులకు గాను హుండీల ద్వారా 1,40,88,806 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 115 గ్రాముల బంగారు,రెండు కిలోల 510 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 10,041రూపాయలు ఆదాయంగా వచ్చింది. నిత్యాన్నదాన హుండీ ద్వారా 46,285 రూపాయలు ఆదాయంగా లభించింది. దీనితో పాటు 506 అమెరికా డాలర్లు, 100 ఆస్ట్రేలియా డాలర్లు, 35 యుఏఈ దినార్స్, 100 కెనడా డాలర్లు,15 ఇంగ్లాండ్ పౌండ్స్,34 మలేషియా రింగిట్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి,ధనుంజయ,ప్రసాద్, సూపరెండెంట్లు కోదండపాణి, శ్రీధర్బాబు, బాలరంగస్వామి, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యంనాయుడు, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు నిజమైన మార్గదర్శకులు

రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త : ప్రతి సంస్థలోని విశ్రాంత ఉద్యోగులు నిజమైన మార్గదర్శకులని సిఆర్ఎస్ సి డబ్ల్యూ దేవసహాయం ఉద్ఘాటించారు. రేణిగుంట సిఆర్ఎస్ ప్రథమ కార్యాలయ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత వైద్య సంస్థకు చెందిన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూఎం దేవ సహాయం మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులను తక్కువగా అంచనా వేయకూడదన్నారు. వారికున్న అపార మేధాశక్తిని వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎన్నో పరిశ్రమల్లో విశ్రాంతి ఉద్యోగులు తమ అపారమైన అనుభవంతో ఎన్నో కష్టమైన సమస్యలను పరిష్కరించడమే అంతు చిక్కని యంత్ర మరమ్మత్తులను నిర్వహించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ బ్రహ్మానందం, విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి విజయ్ కుమార్, అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, గజపతి నాయుడు, కేకే రెడ్డి, వెంకటకృష్ణ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఘన సన్మానం

చంద్రగిరి, మార్చి 7 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మన సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా ఎదుగుతూ కుటుంబాన్ని అన్నివిధాలుగా తీర్చిదిద్దుతున్న మహిళలలు ఎక్కడైతే గౌరవించబడుతుందో ఆ ఇంటితో పాటు ఆదేశం అన్నివిధాల అభివృద్ధి చెందగలదన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని రంగాలలో అవకాశాలను కల్పించడంతో పాటు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. అన ంతరం పంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, డాక్టర్ కవిత, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ హిమబింధు, డాక్టర్ స్వర్ణలత, హెడ్ నర్స్ కళావతిలను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెడుతూ మహిళా దినోత్స శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో సర్పంచ్, వైద్య బృందం ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు, సభ్యులు కాయం తేజోవతి, జె.జయరామ్లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు సుబ్రమణ్యం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, డాక్టర్ సోమశేఖర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో... బ్రాహ్మణ జిల్లా సంఘాల సమావేశం

పుత్తూరురూరల్, మార్చి 7 ప్రభాతవార్త: రేపు ఆదివారం ఏపీబీఎస్ఎస్ తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమాజం జిల్లా సమావేశం పుత్తూరులో నూతన బ్రాహ్మణ భవనంలో పుత్తూరు గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సమైక్య గౌరవ సంఘ అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లాలోని (తిరుపతి, చంద్రగిరి, పుత్తూరు, నగరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, గూడూరు, నాయుడుపేట, వాకాడు, సూళ్లూరు పేట, వెంకటగిరి) బ్రాహ్మణ సంగాలు ప్రతినిధులు అందరూ ఈ యొక్క సమావేశంలో పాల్గొనాలని వారు కోరారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పుత్తూరు హైవేలోని (మలేషియా మురుగన్) శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం సమీపంలోశ్రీ గాయత్రి బ్రాహ్మణ భవనం సమావేశం జరుగుతుందని ఏపీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఓ.వి.రామశర్మ, ప్రధాన కార్యదర్శి కె.మల్లికార్జున్శర్మలు తెలిపారు. కావున బ్రాహ్మణ సంఘాలు పాల్గొని ఈ సమావేశం విజయవంతం చేయాలని వారు కోరారు.

# గూడూరు డివిజన్

## ఆగివున్న ట్రాక్టర్ను...ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**-పన్నెండుమంది ప్రయాణికులకు తీవ్రగాయాలు**

నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త : పెళ్ళకూరు మండలం కొత్తూరు వద్ద జాతీయ రమదారిపై ఆగివున్న ట్రాక్టరును ఆర్టీసీబస్సు ఢీ కొని పన్నెండుమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల సమాచారం మెరకు వివరాలిలా ఉన్నాయి. గూడూరు డిపోకి చెందిన బస్సు 40మంది ప్రయాణికులతో తిరుపతి నుండి నెల్లూరుకు వెళుతుండగా మార్గమధ్యలో పెళ్ళకూరు మండల, కొత్తూరు వద్దకు వచ్చేసరికి ఆగివున్న ట్రాక్టర్ను ప్రమాదవశాత్తు ఢీ కొంది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పన్నెండుమంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకొన్న పెళ్ళకూరు ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను 108సహాయంతో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆదుమరచి నిద్రలోనికి జారుకోవడంవల్లనే ఈప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. పెళ్ళకూరు ఎస్సై నాగరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్బికెఆర్ ఐఎస్టిలో స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

కోట, మార్చి 7 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్లోని ఎన్బికెఆర్ ఐఎస్టిలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) స్టూడెంట్ చాప్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఇఐతో సభ్యత్వం పొందిన విద్యార్థులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ రకాల సదస్సులు, వర్క్షాప్లలో పాల్గొనడానికి చెల్లించే ప్రవేశ రుసుముతో కొంతమేరకు సబ్సిడీ రాయితీతో పాటు ఐఇ జర్నల్స్కు ఉచిత సబ్స్క్రిప్షన్ లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సభ్యత్వం తీసుకున్న 50 మంది విద్యార్థులకు డైరెక్టర్ విజయకుమార్రెడ్డి చేతులు మీదుగా మెంబర్షిప్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ డి.శ్రీనివాస్, ఫ్యాకల్టీ అడ్వయిజర్ దిలీప్కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తడకండ్రిగలో మహిళా ఉద్యోగులకు సన్మానం

తడ, మార్చి 7 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తడ మండలం తడకండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మహిళా ఉద్యోగులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఎస్.సురేంద్ర, డి.సతీష్ తదితరులు ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులను కూడా 11 మందిని సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులు స్వరాజ్యలక్ష్మి, బేబోరమ్మ, భవిత కేంద్రం ఉపాధ్యాయులు కల్పన, ప్రియాంక, మంజుల, అంగన్వాడీ టీచర్లు అనిత, రేఖ, మధ్యాహ్న భోజనం స్టాఫ్ కుప్పమ్మ, మునెమ్మ, రమణ, ఆయమ్మ రత్నలను సత్కరించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : చైర్పర్సన్

వెంకటగిరి, మార్చి 7 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని చైర్పర్సన్ నక్క భానుప్రియ తెలిపారు. పట్టణంలోని విశ్వదయ డిగ్రీ కళాశాల వేదికగా మహిళల దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్పర్సన్ నక్కా భానుప్రియ పాల్గొన్నారు. మహిళలు ఇప్పటికే అన్ని రంగాల్లో ముందున్నారని ఇంకను దూసుకు పోవాలని తెలిపారు. ఇప్పటికే మహిళల పట్ల కొంత వివక్షత జరుగుతున్నట్లు ఆందోళన చెందారు. విశ్రాంత వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిని మల్లమ్మ, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రేవతి, డాక్టర్ అనురాధ, డాక్టర్ రెడ్డి రాణి, నిరుపమ్మ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

చిల్లకూరు, మార్చి 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాలిచెర్లవారిపాళెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రింటర్ను బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత వరిధిరెడ్డి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సంఘం సభ్యులు వరిధిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కె.సనత్ కుమార్రెడ్డి, సిద్ధారెడ్డి, మూలి హరినాథ్రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర, వి.వి.కుమార్, మాధవయ్య, ప్రజేంద్ర, సుగుణ, సురేంద్రతో పాటు విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం దాతలను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## రోడ్డు నిర్మాణంను పరిశీలించిన ఎంపిడిఓ

వాకాడు, మార్చి 7 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వాకాడు గ్రామంలోని చర్చి కాంపౌండ్ దగ్గర ఐదు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. సిమెంట్ రోడ్లు ఎలాంటి అవకతవకలు జరగకుండా నిబంధనలు ప్రకారం వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ సహాయకులు వసుధ, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి ఎంపీడీవో

వాకాడు, మార్చి 7 ప్రభాతవార్త: స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, ప్రతిరంగంలో పురుషులతో సమానంగా పోటీ ఇవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జమ్మ, అంగన్వాడి సిబ్బందితో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర